ఈనాడు
హనుమకొండ
ఆదివారం నవంబరు 5, 2023

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**ధర్మసాగర్, న్యూస్‌టుడే :** ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలోని దిల్లీ పబ్లిక్ స్కూల్(డీపీఎస్)లో శనివారం నిర్వహించిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మూడో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు తయారు చేసిన 500 రకాల వస్తువులను ప్రదర్శించారు. పాఠశాల ఛైర్మన్ రవి కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు రేపటి ప్రపంచానికి జీవం పోసేలా, సమాజ హితానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పిళ్లై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.